# పరివర్తనము చెందుచున్న కాలము

(ఒకని పరిపాలన నుండి మరియొకని పరిపాలనకు మార్పుచెందుచున్నప్పటి మధ్యకాలము)

## The Transition Period

**పాఠము ఉద్దేశము:** దేవుని రాజ్యము మార్పు చెందుచున్న కాలములో, యేసు భూమి మీద ఉండగా, దానిని గూర్చి ఆయన ద్వారా ఇవ్వబడిన కొన్ని ప్రత్యేక వాఙ్మూలములు, వృత్తాంతములు మరియు ఉపమానములను ఆలోచించుట

**లేఖన భాగము** : మత్తయి 9:10-17; మార్కు 2:15-22; లూకా 5:29-39; లూకా 16:19-31; మత్తయి 13:51-53.

## ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

మత్తయి 9:10-13; మార్కు 2:15-17; లూకా 5:29-32.

**స్థలము** : మత్తయి (లేవి) యొక్క స్వస్థలమైన గలిలయ సముద్రమునకు దగ్గరనున్న గ్రామము. మార్కు 2:13,15.

**సందర్భము** : మత్తయి తను యేసు యొక్క అనుచరులలో ఒకడిగా వుండుటకు పిలువబడుటను బట్టి యేసుకు మరియు ఆయన శిష్యులకు విందు ఇచ్చెను. పిలువబడిన ఇతరులు అతని స్నేహితులు మరియు సహచరులైయున్నారు. పరిసయ్యులు వారిని పాపులుగా ఎంచిరి. ఎందుకు యేసు పాపులతో కలసి భోజనము చేసెనో పరిసయ్యులు తెలసికోగోరిరి.

**సమయము** : యేసు గలిలయ పరిచర్యలోని తొలిదినములు.

**శ్రోతలు** : "రోగులకే గాని ఆరోగ్యము గలవారికి వైద్యుడక్కరలేదు" అని యేసుచే చెప్పబడిన మాట వినుట ఎంతో భాగ్యము అని హాజరయిన వారందరు నెంచిరి. అయితే, అతిథులుగాని పరిసయ్యులు, ముఖ్య గ్రహీతలుగా కనిపించుచున్నారు.

**లక్ష్యము** : ఆయన చెప్పిన మాటలు వినుచుండిన వారందరు, వారు ఎవరైనప్పటికి, యేసు పాపులను వెదకి రక్షించ వచ్చెనని తెలసి కొనునట్లు సహాయము చేయుట. అదే విధముగా దేవుడు మన అర్పణల కంటే ఎక్కువగా మన హృదయ స్థితిని మరింతగా పట్టించు కొనునని తెలిసికొనుట.

**యేసు వేసిన బంధము (hook):** ఎవ్వరికి వైద్యుడు అవసరమో ప్రతి ఒక్కరికి తెలియును. అది పాపి కొరకైయున్నది, కాని పరిసయ్యులు తమ పాపములను ఒప్పుకొనరు.

## ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

మత్తయి 9:14-17; మార్కు 2:18-22; లూకా 5:33-39

**స్థలము** : గలిలయలోని ఎక్కడో ఒకచోటు కావచ్చును.

**సందర్భము** : బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యులు ఉపవాసమును గూర్చి ఒక ప్రశ్న అడుగు సందర్భము.

**సమయము** : గలిలయ పరిచర్యలోని తొలి దినములు.

**శ్రోతలు** : యేసు శిష్యులు మరియు యోహాను శిష్యులు

**లక్ష్యము** : యేసు నిజముగా ఎవరైయున్నారో వారు తెలసికొనుటకు సహాయము చేయుట. ఆయన రాజ్యమునందు సమస్తము క్రొత్తదిగా నుండును.

**యేసు వేసిన బంధము (hook)** : పెండ్లికుమారుడు మరియు ద్రాక్షారసము మరియు వస్త్రములను గూర్చిన యేసు యొక్క ప్రశ్నలన్నింటికి సమాధాన ములు వారికి తెలియును.

## ఉపోద్ఘాతము

ఈ పాఠము సాధారణముగా తెలిసిన పాత బట్టకు కొత్త మాసిక, పాత ద్రాక్షా తిత్తులయందు క్రొత్త ద్రాక్షారసము మరియు గృహ నిర్వాహకులు అను ఈ ఉపమానముల నుండి సూత్రములను వినియోగించును. ధనవంతుడు మరియు లాజరు అను వృత్తాంతము కూడా పరిగణనలోనికి తీసుకొనబడును. పాఠము యొక్క లేఖన భాగములు పాఠ్యాంశమునందు కనుగొనగలరు.

ఈ పాఠము కొరకై మనము ఎంపికచేసిన శీర్షిక దేవుడు తన ప్రజల కొరకై తన రాజ్యమును నిర్మించి, పరిపాలించిన మార్గమునందు దేవుడు చేసిన పరివర్తనము (మార్పు). అది మోషే ధర్మశాస్త్రము మరియు లేవీ యాజకత్వముతో కూడిన ఇశ్రా యేలీయుల యొక్క క్రమము నుండి "క్రీస్తునందు" యాజకుడుగా మరియు రాజుగా యేసు యొక్క పరిపాలనకు మార్పు చెందు మధ్యకాలమైయున్నది. ఇట్లు మార్పు చెందుచున్న మధ్య కాలము (పరివర్తనకాలము) పాత నిబంధన నుండి క్రొత్త నిబంధనకై యున్నది (హెబ్రీ 8:6-13). బైబిలు నేర్చు కొనుచున్న విద్యార్థి దేవుడు మోషే ధర్మ శాస్త్రముచే తన ప్రజలతో వ్యవహరించుచుండిన కాలమునందే యేసు జీవించి, మరణించెనని అర్థము చేసుకొనవలెను (గలతీ. 4:4,5). యేసు యొక్క బోధలు యేసుకు పరిపాలన అప్పగించిన తరువాత దేవుని రాజ్యముతో కూడినవైయుండును (మార్కు 9:1). అది గతంలో దేవుని రాజ్యమైయున్నది, ఇప్పుడూ దేవుని రాజ్యమై యున్నది, కాని మనము పరిపాలనా విభాగము యొక్క మార్పును గూర్చి మాట్లాడు కొందుము.

అనేక తప్పుడు బోధలు ముందుకు వచ్చెను, ఎందుచేతననగా అపొస్తలుల కార్యముల గ్రంథములోని రెండవ అధ్యాయమునందు జరిగిన సంగతులు చరిత్ర యందు సరియైన రీతిగా యేర్పాటు చేయబడలేదు. ఇది పాత దాని నుండి క్రొత్త దానిని మనము వేరు చేయు ఖచ్చితమైన దినమైయున్నది. క్రొత్తది అనగా అర్థము - యేసు రాజుగా నుండిన దేవుని రాజ్యము. ఇది మానవాళికి అనుగ్రహించ బడిన నూతన జన్మ యొక్క మొట్ట మొదటి రోజు. ఇది దేవుడు ప్రజలను వారిలో నివసించు పరిశుద్ధాత్మతో తన కుమారులుగా స్వీకరించుట మొట్ట మొదటిసారై యున్నది. మొట్ట మొదటి సారిగా ఒక మానవుడు "లోకపు పరిధి" నుండి "క్రీస్తునందు" అని తెలియుచున్న ఈ నూతన పరిధిలోనికి బదిలీ కాగలిగెను. అట్టివారు క్రీస్తు యొక్క సువార్తచే లోకములో నుండి "వెలుపలకు పిలువ"బడిన వారైయున్నారు. ఫలితముగా, వారు క్రీస్తు సంఘమై యున్నారు. ఇప్పుడును బైటకు పిలువబడినవారు క్రీస్తు సంఘమై యుందురు. అది ఒక గొప్ప దినమైయున్నది.

## పాఠము

*ఇంటిలో భోజనమునకు యేసు కూర్చుండియుండగా ఇదిగో సుంకరులును, పాపులును అనేకులు వచ్చి ఆయన యొద్దను, ఆయన శిష్యుల యొద్దను కూర్చుండిరి. పరిసయ్యులు అది చూచి - మీ బోధకుడు సుంకరులతోను, పాపులతోను కలసి యెందుకు భోజనము చేయుచున్నాడని ఆయన శిష్యులనడిగిరి. ఆయన ఆమాట విని రోగులకేగాని, ఆరోగ్యము గలవారికి వైద్యుడక్కరలేదు గదా. అయితే నేను పాపులను పిలువ వచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదు. గనుక - కనికరమునే కోరుచున్నాను గాని బలిని కోరను అను వాక్యభావమేమిటో మీరువెళ్లి నేర్చుకొనుడని చెప్పెను.*
*మత్తయి 9:10-13.*

పరిసయ్యులు సాధారణముగా ప్రవక్తలచే వాగ్దానము చేయబడిన మెస్సీయగా నజరేయుడైన యేసును గుర్తించలేకపోయిరి. అలా గుర్తించ లేకపోవుటకు గల ఒక కారణము మానవుని కొరకైన దేవుని యొక్క పూర్తి కార్యక్రమమును తమ సొంత ఆలోచనలచే మెలిపెట్టుటను బట్టియైయున్నది. రాజ్యము గూర్చి వారియొక్కఉద్దేశ్యము పాపులను (తమ యొక్క స్థాయినిబట్టి) రాజ్య పౌరత్వమును అనుభవించుటకు అనుమతించలేదు. రోగికి వైద్యుడు కావలయునను సత్యమును యేసు తెలియజేసెను. రోగులైన ప్రజలకు, తాము రోగులమని తెలియకపోతే, వైద్యుని దగ్గరకు వెళ్లరనునది కూడా వాస్తవమైయున్నది. పరిసయ్యులకు ఆత్మీయముగా రోగము ఎక్కువ వున్నది, కాని వారు దానిని తెలసికొనునట్లు కనిపించుటలేదు. పరలోకము నుండి ప్రత్యేకముగా యేసు సందర్శించిన తరువాత పరిసయ్యుడైన సౌలు చివరగా తను ఆత్మీయముగా రోగినని గ్రహించెను (అపొ. కార్య. 9:5). ఆయనే అపొస్తలుడైన పౌలు (ఫిలిప్పీ. 3:4-6).

యేసురాజుగా రాజ్యము యొక్క స్థితి మారిపోవును. ధర్మశాస్త్రకాలము నందు దేవుని రాజ్యము దాని పౌరులకు పరిపాలనా సేవలు అందించిన దానికంటె ఎక్కువగా మరింత వ్యక్తిగతమైన రీతిలో పౌరులకు సేవచేయును. దేవుడు బలినికాక కనికరమును కోరుచున్నాడని యేసుచెప్పెను. ఈ రాజ్యమునకు కనికరముచూపించు ప్రజలను తయారు చేయగల శక్తియున్నది. రాజు/యాజకుని యొక్క రక్తము పాపులు తాము పాపము చేసితిమను దోషారోపణను కూడా శుద్ధిచేయును. అందుచేత, ఆయన సారూప్యములోనికి మారుట మనకు సాధ్యమైయున్నది (రోమా 8:29). నిత్యజీవము నందు వున్నటువంటి జీవ నియమములను మరియు ఆయన రాజ్యము స్థాపించుటకు ముందు ఆయన బలిఅర్పణపై ఆధారపడి కృపాబోధను యేసు బోధించెను. వాటిని మనము సువార్తలయందలి ఆయన బోధల నుండి మరియు మనుష్య కుమారుడుగా ఆయన జీవించిన జీవితము నుండి నేర్చుకొనగలము.

యోహాను శిష్యులు యేసును దేవుని కుమారునిగా గుర్తించినట్లు కనిపించలేదు. వారు పెండ్లికుమారునకు ఇచ్చు ప్రముఖమైన స్థానమును ఆయనకు ఇవ్వలేదు. యేసు తను వెళ్లిపోయిన తరువాత తన శిష్యులు ఉపవాసము చేయుదురని చెప్పెను. యూదులు ఉపవాసము చేయుటను నమ్ముదురని గమనించవలెను (మత్తయి 6:16-18).

*అప్పుడు యోహాను శిష్యులు ఆయన యొద్దకు వచ్చి -పరిసయ్యులును, మేమును తరచుగా ఉపవాసము చేయుచున్నాము గాని నీ శిష్యులు ఉపవాసము చేయరు దీనికి హేతువేమని ఆయనను అడుగగా. యేసు -పెండ్లికుమారుడు తమతో కూడ నుండు కాలమున పెండ్లి యింటివారు దుఃఖపడగలరా? పెండ్లికుమారుడు వారి యొద్దనుండి కొనిపోబడు దినములు వచ్చును, అప్పుడు వారు ఉపవాసము చేతురు.* *మత్తయి 9:14,15.*

యేసు ఉపవాసము వుండెను (మత్తయి 4:2). అదేవిధముగా, సంఘసభ్యులు కూడా అనేక సందర్భములలో ఉపవాసముండిరి (అపొ. కార్య. 13:3, 14:23). నేడు క్రైస్తవులు ఉపవాసమును గూర్చి తీవ్రముగా ఆలోచించుచున్నారు. సంఘము సువార్త పనికి సహోదరులను పంపు సందర్భమునందు అది పాటించబడెను (అపొ. కార్య. 13:2). మన నిర్ణయములను తీసుకొను ప్రక్రియ ఆహారము తీసుకొనకుండుటచే పొడిగించబడినట్లయిన అప్పుడు మన జీవితములలో "పెద్ద నిర్ణయాలు" తీసు కొనుటలో సహాయము చేయునట్లు ఉపవాసము ఖచ్చితముగా సరియైన ఆచరణయై యున్నది.

క్రింద పేర్కొనబోవు ఉపమానము మత్తయి, మార్కు మరియు లూకాచే చెప్ప బడెను. యేసుచే చెప్పబడిన ఈ క్రింది మాటను వీరందరు తమ రచనలలో చేర్చిరి.

*ఎవడును పాత బట్టకు క్రొత్త మాసిక వేయడు వేసిన యెడల ఆ మాసిక బట్టను వెలితిపరచును, చినుగు మరి యెక్కువగును. మరియు పాతతిత్తులలో క్రొత్త ద్రాక్షా రసముపోయరు పోసినయెడల*

*తిత్తులు పిగిలి, ద్రాక్షారసము కారిపోవును, తిత్తులు పాడగును. అయితే క్రొత్త ద్రాక్షారసము క్రొత్త తిత్తులలో పోయుదురు, అప్పుడు ఆ రెండును చెడిపోకయుండునని చెప్పెను. మత్తయి 9:16,17.*

తన రాజ్యమును గూర్చి వారియొక్క ఆలోచనలన్నియు తప్పు అని తన శ్రోతలయిన యూదులకు యేసు చెప్పుచున్నట్లు కనిపించుచున్నది. వారు కలిగి యున్న దానికి వాగ్దానము చేయబడిన మెస్సీయ అనుగ్రహించు దానిని జతచేయ వలెనను ఆలోచనను కలిగియున్నట్లుగా అనిపించుచున్నది. వారు మెస్సీయ రాజుగానున్న భౌతిక ఇశ్రాయేలును తమ మనస్సులలో కలిగియుండవచ్చును. ఈ ఉపమానముల నుండి యేసు "పూర్తిగా నూతనమైన" యేర్పాటును గూర్చిన సంగతులను ఆలోచించు చున్నాడని మనము అర్థము చేసుకొందము. లేవీ యాజకత్వ ఆరాధన మనమునేడు ఆరాధించుచున్న ఆరాధనకు "పోలిక" అనునది సత్యమై యున్నది. అయినప్పటికి, ఆ విధమైన ఆరాధన నుండి యేసు రాజ్యము యొక్క పరిపాలనలోనికి తీసుకొని వచ్చునదేదియు లేదు. పరివర్తన చెందుచున్న కాలము మోషే ధర్మశాస్త్రము, లేవీ యాజకత్వము మరియు జంతు బలులు పూర్తిగా నిలచిపోవుటతో కూడియున్నది. ఇంతకు ముందు అన్నిటియందు వున్న సున్నతికూడా ఇక ఎంత మాత్రమును "నీతి గురుతుగా" వుండలేదు. యోహాను 7:22 రోమా 4:11 చూడుము. క్రైస్తవునియందు పరిశుద్ధాత్ముని యొక్క ఉనికి నేడు దేవుని యొక్క ప్రజలపై దేవుని ముద్రగానున్నది యోహాను 7:37-39, అపొ. కార్య. 5:32; ఎఫెసీ. 1:13, 14 చూడుము.

ఈ పుస్తక రచయితకు, ధనవంతుడు పేదలాజరు వృత్తాంతము ఉపమానముల క్రిందకు రాదు. అసలైన ఉపమానము నిజజీవితమును గూర్చి బాగుగా తెలసిన ప్రతిదినము జరుగుచున్న ఒక కథతో కూడియుండును. అయితే ధనవంతుడు, లాజరు వృత్తాంతము దీనికి భిన్నముగా నున్నది. ఈ వృత్తాంతము మరణము తరువాత వుండు తెలియని ఆత్మీయ లోకమును గూర్చిన వృత్తాంతమైయున్నది. ఈ వృత్తాంతము పరివర్తన చెందుచున్న కాలమునకు సమకాలికము. దయచేసి లూకా 16:19-31 చదువుము. ఇద్దరు వ్యక్తులు చనిపోయిరి. ఒకరు అబ్రాహాము రొమ్మునకు కొనిపోబడెను. మరి యొకడు పాతాళము నందు ఒక భాగమయిన వేదనకరమైన స్థలమునకు వెళ్లెను. ధనవంతుడు అబ్రాహామును సహాయము చేయుమని అడిగెను. అది అసాధ్యమని ఆయన చెప్పెను.

అతని తదుపరి కోరిక మరియు అబ్రాహాము ప్రత్యుత్తరము, యేసు చెప్పిన వృత్తాంతమునందు ముఖ్యమైన అంశమైయున్నది. ధనవంతుడు అబ్రాహామును తన ఐదుగురు సహోదరులను హెచ్చరించుటకు ఒకనిని పంపుమని అభ్యర్థించెను. వాస్తవమునకు తను యే జీవితమును జీవించుటను బట్టి అక్కడకు వచ్చెనో అటువంటి జీవితమునే వారు జీవించుచుండిరి. అబ్రాహాము ఈలాగు ప్రత్యుత్తరమిచ్చెను, "వారి యొద్ద మోషేయు ప్రవక్తలును ఉన్నారు. వారి మాటలు వినవలెనని అతనితో చెప్పెను." అయితే అతని సహోదరులు ధర్మశాస్త్రము బోధించువారి మాటలను మరియు ప్రవక్తల బోధలను విందురని ధనవంతుడు విశ్వసించలేదు. మృతులలో నుండి ఒకడు లేచిన యెడల వాని మాటలను అతని సహోదరులు విందురని అతడు భావించెను. అబ్రాహాము ఈ సందర్భములో ఒక మాటను చెప్పెను. అది ప్రవచనము మరియు నియమమునకు సంబంధించినది.

*అందుకతడు - మోషేయు ప్రవక్తలును (చెప్పినమాటలు) వారు విననియెడల మృతులలోనుండి ఒకడు లేచినను వారు నమ్మరని అతనితో చెప్పెననెను. లూకా 16:31*

ప్రవచనమునందున్న ఆ అంశము అతిత్వరలోనే నెరవేరును. యేసు పాతాళము నుండి తిరిగి వచ్చును. ఆయన అపొస్తలులకు మరియు సంఘమునకు ధర్మ శాస్త్రమును మరియు ప్రవక్తలను తిరస్కరించిన అదే ప్రజలకు రాజ్య సువార్తను ప్రకటించు పని అప్పగించును. ఇక్కడ సూత్రమేమైయున్నదనగా ధర్మశాస్త్రము పట్ల మరియు ప్రవక్తలపట్ల గౌరవభావము లేని వారు మృతులలో నుండి ఒకడు లేచినను ప్రభావితము చేయబడరు. లోకేచ్ఛలను వెదకు ప్రజలు కనీసము తమ కుటుంబ సభ్యులలో ఒకడు మృతులలో నుండి వచ్చి, నరకమును గూర్చి హెచ్చరించినప్పటికిని తమ వెదకులాట నుండి వెనుకకు తిరగరు. అది వారి వేగమును కొద్దిగా తగ్గించ వచ్చును. దురాశపరుడైన ఒక వ్యక్తిని నరకమునకు పోవుదువు అనుమాట అతని లేదా ఆమెను నరకమునకు పోకుండ ఆపలేదు. ఇది ఒక క్రొత్త ఆశతో కూడిన ఒక సందేశమును తీసుకొనివచ్చును - అది దేవుని కుమారుడుగా నుండుటను గూర్చినదై యున్నది. యేసు మరణము నుండి తిరిగిలేచి నప్పుడు ధనవంతుని యొక్క ఐదుగురు సహోదరులలో ఏ ఒక్కడు తమ జీవన విధానమును మార్చుకొనలేదనునది పూర్తిగా వాస్తవము. ఈ వృత్తాంతము మోషే ధర్మశాస్త్రము క్రింద ప్రారంభముచెంది యేసు పునరుత్థానము ద్వారా దాని ముగింపు చూపించబడెను. ఇది పరివర్తన చెందుచున్న(ఒక స్థితి నుండి మరియొక స్థితికి మారుచున్న) కాలమునకు సంబంధించిన వృత్తాంత మైయున్నది.

*ఆయన - అందువలన పరలోకరాజ్యములో శిష్యుడుగా చేరిన ప్రతి శాస్త్రియు తన ధననిధిలో నుండి క్రొత్త పదార్థములను పాత పదార్థములను వెలుపలికి తెచ్చు ఇంటి యజమానుని పోలియున్నాడని వారితో చెప్పెను. మత్తయి 13:52.*

ఈ చిన్న ఉపమానమునందు లేదా ఉపమానాలంకారమునందు యేసు యొక్క మనస్సులో వున్న ఇంటి యజమానుడు తన గృహమునందు చాలా కాలము నుండి నివసించుచున్నాడు. బహుశా, అతడు తన స్థలమును తన పూర్వీకులయొద్ద నుండి వారసత్వముగా పొందియుండ వచ్చును. అతడు అనేక తరముల నుండి వస్తువులను తయారు చేస్తూవున్నాడు అదేవిధముగా

కొన్ని ఆధునిక వస్తువులను కూడా తయారు చేస్తూ వున్నాడు. శాస్త్రి లేఖనములను తిరిగి వ్రాయువాడైయున్నాడు. తన రాజ్యములోనికి మార్పుచెందిన శాస్త్రి సిలువ యొక్క రెండు ప్రక్కలను (పాతనిబంధన, క్రొత్తనిబంధన) అనుభవించగలవాడై యుండునని యేసు చెప్పెను. అతడు పాత సంగతుల నుండి మరియు క్రొత్త సంగతుల నుండి తీసిన వాటిని పోల్చు గృహస్థుడైయున్నాడు.

మోషే ధర్మశాస్త్రము క్రింద ఒక విశ్వాసముగల యూదుడుగా జీవించుటను నీవు ఊహించగలవా? నీ జీవితమంతయు మెస్సీయ కొరకు యెదురు చూచుచుండ వలసి వచ్చును. నీవు జంతుబలులను అర్పించుచూ, వాగ్దానములను గూర్చి చదువుతూ నుందువు. అప్పుడు, ఒక్కసారిగా, దేవుని కుమారుడు నీతోపాటుగా ఈ లోకములోనికి ఇక్కడకు వచ్చెను! నీవు ఎంతో విశ్వాస పూర్వకముగా పఠించుచున్న లేఖనములయందు ప్రవచించబడినట్టి రీతిగనే నీకొరకు ఆయన మరణించును. ఆయన తిరిగి లేచెను మరియు నీవు విశ్వసించి, తిరిగి జన్మించితివి. నీవు ఇక యెంత మాత్రమును జంతుబలిని అర్పించవలసిన అవసరతలేదు. ఆయన ఒక్కసారే అందరి పాపముల నిమిత్తము బలి అర్పణగా ఆయన తన్ను తాను అర్పించుకొనెను. నీవు వాస్తవముగా శుద్ధిచేయబడి యున్నావు. పరిశుద్ధాత్ముడు నీతో నివసించుటకు వచ్చెను. నీవు పరివర్తన చెందుచున్న (మార్పుచెందుచున్న) కాలముగుండా నివసించితివి. విశ్వాసియైన శాస్త్రి ఎటువంటి గొప్ప అనుభూతిని అనుభవించి యుంటాడో!

అపొస్తలుల కార్యగ్రంథము రెండవ అధ్యాయము నందు అపొస్తలులచే ప్రకటించబడిన సువార్త ప్రసంగము లిఖించబడినట్టుగా పరివర్తన చెందుచున్నకాలము ముగించబడినదనునది ప్రపంచమునకు తెలియజేసిన ప్రకటనయై యున్నది. యేసు రాజుగా మరియు యాజకుడుగా ఆసీనుడయ్యెను. వారు ఇక ఎంతమాత్రమును మోషేను గూర్చి లేవీ యాజకుని గూర్చి ఎదురు చూడవలసిన అవసరతలేదు. మోషే దీనితో అంగీకరించి యుండెను. ద్వితి. 18:18,19 చూడుము. పేతురు తరువాత ఈ సంఘటనలను అపొస్తలుల కార్యగ్రంథము నందు ప్రారంభముగా పేర్కొనెను.

> *నేను మాటలాడనారంభించినప్పుడు పరిశుద్ధాత్మ మొదట మనమీదికి దిగిన ప్రకారము వారి మీదికిని దిగెను.* *అపొ. కార్య. 11:15.*

బైబిలు బోధలను (సిద్ధాంతములను) బోధించుటను ప్రారంభించుటకు ముందు దేవుని వాక్యము బైబిలు ఉపాధ్యాయులచే సరియైన రీతిలో విభజించబడవలెను. అట్లుకానియెడల, మనము ఉద్దేశ్యపూర్వకముగా కాకనే సత్యమునకు బదులుగా అసత్యమును బోధింతుము.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. బైబిలు చరిత్ర యొక్క ఏయుగము క్రింద యేసు జీవించెను మరియు మరణించెను?
2. మనము పాత నిబంధన నుండి క్రొత్త నిబంధనను వేరుపరచు ఖచ్చితమైన దినముయేది?
3. ఆ దినము నందు మొట్టమొదటి సారిగా విశ్వాసులకు అందుబాటులోనికి వచ్చిన కొన్ని ఆశీర్వాదములను పేర్కొనుము?
4. యూదులు మెస్సీయగా యేసును గుర్తించలేక పోవుటకుగల ఒక కారణమును పేర్కొనుము.
5. ఎందుకు యేసు రాజ్యము కనికరము గల ప్రజలను అందించగలదు?
6. ఎందుకు యోహాను శిష్యులు యేసును దేవుని కుమారునిగా గుర్తించలేక పోయారని పించుచున్నది?
7. మత్తయి 9:16-17 వచనముల యందు పేర్కొన్న ఉపమానముల యొక్క నీ అవగాహనను తెలుపుము?
8. లూకా 16:19-31 ఒక వృత్తాంతము లేదా ఒక ఉపమానమని ఎందుకు నీవు భావించుచున్నావో నీయొక్క వాదనను తెలుపుము?
9. ధనవంతుడు అబ్రాహామునకు చేసిన ముఖ్యమైన మనవి యేది? ఎట్లు అబ్రాహాము చెప్పిన సమాధానము ప్రవచన పూర్వకమైయున్నది?
10. లూకా 16:19-31 నుండి యేర్పరచు సూత్రము యేమిటి?
11. క్రైస్తవ్యములోనికి మారిన శాస్త్రి ఎటువంటి ప్రయోజనములను కలిగి యున్నాడు?
12. దేవుని వాక్యమును బోధించు ఉపాధ్యాయునికి (బోధకునికి) సరిగా బైబిలు చరిత్రను తెలసికొనుట ఎందుకు ప్రాముఖ్యమై యున్నది?